01ATP10F_01ATP10F.qxd 10-04-2025 PM 11:27 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శుక్రవారం 11 ఏప్రిల్ 2025 | పేజీలు : 04


### నూతన మద్యం విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ

# నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నాం

నూతన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో గోడౌన్ ను ప్రారంభించిన రాష్ట్ర ఎక్సైజ్ గనులు మరియు భూగర్భ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే పరిటాల సునీత



నూతన మద్యం గోడౌన్ ను ప్రారంభిస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

**అనంతపురం రూరల్,ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

నూతన మధ్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, గనులు మరియు భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం ఉదయం అనంతపురం రూరల్ మండలంలోని సోముల దొడ్డి గ్రామంలో నూతనంగా 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో గోడౌన్ ను రాప్తాడు,అనంతపురం, మడకశిర, సింగనమల ఎమ్మెల్యేలు పరిటాల సునీత దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఎమ్మెస్ రాజు బండారు శ్రావణి జి.ఏ.డి పొలిటికల్ రెవెన్యూ ఎక్సైజ్ శాఖల ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా ఐఏఎస్ ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు డిస్టర్లరీస్, బ్రేవెరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్ ఐ.ఏ.ఎస్ , రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ఐ.పీ.ఎస్,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ లతో కలిసి ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్, గనులు మరియు భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, సబ్ కమిటీని వేసుకొని ఆరు రాష్ట్రాలను పరిశీలించి నూతన మద్యం పాలసీని తీసుకొచ్చామన్నారు. తద్వారా ఒకవైపు ప్రజల ఆరోగ్యానికి పెద్దపేట వేస్తూ, నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 డిపోలు ఉన్నాయని ,నేడు 11.10 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో 30వ గోడౌన్ ను సాంకేతికతను జోడించి అత్యంత ఆధునికంగా నిర్మించడం జరిగిందన్నారు.రాష్ట్రంలో అత్యంత పారదర్శకంగా 3500 మద్యం దుకాణాల కేటాయింపు చేపట్టామని, మద్యం దుకాణాల కేటాయింపు కోసం 90 వేల దరఖాస్తులుఅందాయని,దరఖాస్తుల ఫీజు ద్వారా సుమారు1800 కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందన్నారు. గోదాము నుంచి వెళ్లే ప్రతి స్టాకు వాహనాన్ని ట్రాక్ చేస్తున్నామన్నారు.వాహనం గోదాం నుంచి దుకాణం వద్దకు వెళ్లే వరకు పర్యవేక్షణ పెట్టే వ్యవస్థ తెచ్చామన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యాన్ని అరికట్టడం ద్వారా రాష్ట్రంలో30 నుండి 40 శాతం అమ్మకాలుపెరిగాయన్నారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను అమలు చేస్తున్నామన్నారు.మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న వారు ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే మొదటిసారి అయితే అయిదు లక్షలు రూపాయలు కాంపౌండ్ను వసూలు చేయడం జరుగుతున్నదని, రెండవసారి ఇలాంటి చర్యలకు పాల్పడితే ఆషాపుల లైసెన్సు లనురద్దు చేయడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, సెబ్ ను 70 ఎక్సైజ్ సిబ్బందితో ఏర్పాటు చేసి ఎన్ఫోర్స్మెంట్ లేకుండా చేశారన్నారు.అప్పటివరకు ఉన్న ప్రముఖ బ్రాండ్లను షాపుల్లో ఉంచకుండా కొత్త కొత్త పేర్లతో నాసిరకం మద్యాన్ని సరఫరా చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డాక సెబ్ ను రద్దుచేసి పూర్వం లాగానే ఎక్సైజ్ శాఖను ఒకటిగా చేశామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తో మాట్లాడి ఎక్సైజ్ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేస్తామన్నారు. రాష్ట్రంలో 29 మద్యం డిపోలు ఉండగా వైసీపీ ప్రభుత్వంలో 10 మద్యం డిపోల ఆదాయాన్ని తాకట్టు పెట్టి 23 వేల కోట్ల రుణం తీసుకున్నారన్నారు.గత ప్రభుత్వంలోజరిగిన మద్యం కొనుగోళ్ల అక్రమాలన్నీ వెలికి తీస్తున్నామని, మద్యం అక్రమాలను నిగ్గుతేల్చుడానికి సిట్ ను ఏర్పాటు చేశామని,

మిగతా 4లో....

# ప్రజా ఆరోగ్యమే ముఖ్యం...

- మద్యం దుకాణాల్లో నాణ్యమైన మద్యం.
- ఏ రాష్ట్రంలో లేని విధంగా 4000 రూపాయల ఎన్టీఆర్ భరోసా పింఛన్ అర్హులు లబ్ధిదారులకు అందజేస్తున్నాము
- శ్రీ సత్యసాయి జిల్లా ఉద్యానవన పంటలలో మంచి ఫలితాలు సాధిస్తున్నది
- రాష్ట్ర ఎక్సైజ్, గనులు మరియు భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర
- గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా బీసీ సంక్షేమానికి 48 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాం.
- గోరంట్ల మండలంలోని పాలసంద్రం వద్ద.... మద్యం గోడౌన్‌ను ప్రారంభించిన మంత్రులు సవితమ్మ, కొల్లు రవీంద్ర.
- పాలసముద్రం వద్ద నిర్మించిన గోడౌన్.....రాష్ట్రంలో 30 వది



రిబ్బన్ కత్తిరించి గోడౌన్ ప్రారంభిస్తున్న మంత్రులు



శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు

**గోరంట్ల ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

నూతన మధ్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నాము రాష్ట్ర ఎక్సైజ్, గనులు మరియు భూగర్భ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. గురువారం పెనుగొండ డివిజన్ పరిధిలోని గోరంట్ల మండలంలో పాలసముద్రము నందు నూతనంగా 1.25 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో గోడౌన్ రెండును మంత్రివర్యులు ప్రారంభించారు ఈ కార్యక్రమంలోరాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్ సవితమ్మ, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి, ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర రెవెన్యూ మరియు ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ నిశాంత్ కుమార్, రాష్ట్ర ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, స్థానిక ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి పెద్దపేట వేస్తూ, నాణ్యమైన మద్యాన్ని సరఫరా చేస్తున్నామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 29 డిపోలు ఉన్నాయని ,నేడు 1.25 కోట్ల రూపాయలతో నిర్మించిన ఐ ఎం ఎఫ్ ఎల్ డిపో 30వ గోడౌన్ ను సాంకేతికతను జోడించి అత్యంత ఆధునికంగా నిర్మించడం జరిగిందన్నారు.రాష్ట్రంలోత్యంత పారదర్శకంగా 3500 మద్యం దుకాణాల కేటాయింపు చేపట్టామని, గోదాము నుంచి వెళ్లే ప్రతి స్టాకు వాహనాన్ని ట్రాక్చేస్తున్నామన్నారు. వాహనం గోదాం నుంచి దుకాణం వద్దకు వెళ్లే వరకు పర్యవేక్షణ పెట్టే వ్యవస్థ తెచ్చామన్నారు. సరిహద్దు రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యాన్ని అరికట్టడం ద్వారా రాష్ట్రంలో30 నుండి 40 శాతం అమ్మకాలు పెరిగాయన్నారు. మద్యం దుకాణాల్లో డిజిటల్ చెల్లింపులను అమలు చేస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్నదని ఏ రాష్ట్రంలో లేని విధంగా 4000 రూపాయలపింఛన్ఇస్తున్నదని,సంవత్సరానికి 33 వేల కోట్ల రూపాయలు, ప్రతి నెల 64లక్షలపింఛన్లుఇస్తున్నామన్నారు. దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లను అర్హత కలిగిన ప్రతి ఇంటికి అందజేస్తున్నామన్నారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించడం కోసం పి4 కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టారన్నారు.కూటమి అధికారంలోకి రాగానే ఎక్సైజ్ వ్యవస్త మొత్తాన్ని ప్రక్షాళన చేశాం.జగన్ పాలనలో కల్తీ బ్రాండ్లతో ప్రజల ప్రాణాలు తీస్తే ప్రస్తుతం నాణ్యమైన బ్రాండ్లు అందుబాటులో ఉంచాం. గతంలో ఆల్కహాల్ మాత్రమే పరీక్షించారు. కానీ నేడు 13 రకాల పరీక్షలు చేసిన తరవాతే షాపులకు తరలిస్తున్నాం. అన్ని బ్రాండ్స్ అందుబాటులో ఉండేలా కూటమి చర్యలు తీసుకున్నది. ట్రాక్ అండ్ ట్రేస్

మిగతా 4లో....



సమావేశంలో జిల్లా టిడిపి ప్రముఖులు

# స్వయం ఉపాధి కూటమి లక్ష్యం

- గోరంట్ల మండలానికి 6 కుట్టు మిషన్ల శిక్షణ కేంద్రాలు మంజూరు ప్రారంభించిన మంత్రి సవితమ్మ
- 90 రోజుల శిక్షణ...పూర్తయిన ప్రతి ఒక్కరికి కుట్టు మిషన్ ఫ్రీ
- 9 నెలల్లో గోరంట్ల మండల అభివృద్ధికి రూ.7.65 కోట్లు మంజూరు, పనులు పూర్తి
- త్వరలో రూ.14 కోట్లతో మండల వ్యాప్తంగా ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు
- మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాదే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించిన మంత్రి సవితమ్మ
- మహిళల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు
- గోరంట్లలో కుట్టుమిషన్ల సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి సవితమ్మ
- అభివృద్ధిపై చర్చకు సిద్ధం వైసిపి నాయకులకు సవాల్ విసిరిన మంత్రి



టైలరింగ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి



స్వయంగా కుట్టుమిషన్‌ను ఆపరేటింగ్ చేస్తున్న మంత్రి

**గోరంట్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం ఉపాదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత జౌళిశాఖా మంత్రి సవితమ్మ తెలిపారు. గోరంట్ల పట్టణంలోని సచివాలయం-4లో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ పథకాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మకు కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవితమ్మ మాట్లాడుతు బిసి కార్పోరేషన్ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో టైలరింగ్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి ఆర్థికంగా వెనుకబడిన బిసిల మహిళలందరికీ ఉచితంగా టైలరింగ్ శిక్షణ ఇచ్చి మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు అందచేస్తామని గోరంట్ల మండల వ్యాప్తంగా 6 కుట్టుమిషన్ కేంద్రాలను ఏర్పాటు చేసి, 90 రోజుల పాటు శిక్షణ ఇస్తున్నామని, శిక్షణ అనంతరం మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందచేస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచి అందిస్తున్నామన్నారు. దీపం

మిగతా 4లో....

## పోలీసుల అదుపులో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ?

4 >>

# మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తిపై కేసు నమోదు



**శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 10,ప్రభాతవార్త ప్రతినిధి:**

ఈ నెల 8వ తేదిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా హెలీ ప్యాడ్ వద్ద హెలీకాప్టర్‌కు సాంకేతిక లోపతం తలెత్తేలా చేశారన్న విషయమై రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రామగిరి మండలం, పాపిరెడ్డిపల్లి గ్రామంలో మృతి చెందిన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించడానికి విచ్చేసిన విచ్చేసినవిషయం విధితమే. ఈ నేపథ్యంలో అక్కడ జరిగిన అల్లర్లకు బాధ్యుడిగా పేర్కొంటూ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి తో పాటు ఆయన అనుచరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు సిఐ తెలియజేశారు. ఐపిసి సెక్షన్ 186,188,341,332ల క్రింద కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రధానంగా హెలికాప్టర్ నిలబడే ప్రదేశంలో చుట్టూ ఏర్పరిచిన బారికెడ్లను ధ్వంసం చేసి విధులలో ఉన్న పోలీసులపై దాడిచేయడంతో పాటు వారిని తోసేసి హెలికాప్టర్ కు సాంకేతిక లోపం తలెత్తేలా వ్యవహరించారని పేర్కొంటూ తోపుదుర్తి ఆయన అనుచరులపై కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు. ఈ అల్లర్లలో ఎవరెవరి ప్రమేయం ఎంతవరకు ఉందో సిసి ఫుటేజ్ ల ఆధారంగా తెలుసుకొని వారిపై కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిసింది. కాగా జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాల మేరకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి ఇప్పటికే దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తున్నది.

# హత్యకు గురైన కురుబ లింగమయ్య బిసి కాదా.. కాలవ

- కూటమి పాలనలో అన్యాయాలకు గురైన బిసిలకు మద్దతుగా యుద్ధం ప్రకటించండి
- తన నిధుల వినియోగంపై విచారణకు ఆదేశిస్తే హర్షిస్తా.. - మాజీ ఎంపి తలారి రంగయ్య



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి తలారి రంగయ్య

**అనంతపురం సిటీ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

రాప్తాడు నియోజకవర్గంలో జరిగిన ఘటనపై సిఐ సుధాకర్ యాదవ్‌కు మద్దతుగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుకు , హత్యకు గురైంది కూడా బిసి సామాజిక వర్గానికి చెందిన కురుబ లింగమయ్య కాదా అని, కనిపించడం లేదా అని మాజీ ఎంపి తలారిరంగయ్య ప్రశ్నించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం జిల్లా బిసిల జిల్లా అని మాట్లాడుతున్నారని జిల్లాలో ఆయన ఒక్కరే బిసినా అని ప్రశ్నించారు. రామగిరి మండలంలో చనిపోయింది కూడా ఒక బిసినే అని ఎందుకు గుర్తించడం లేదన్నారు. టిడిపి నేతలు అధికారంలో ఉంటే ఒకలా, అధికారంలో లేకుంటే ఒకలా ప్రవర్తిస్తుంటారని విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్‌రెడ్డి, హత్యకు గురైన కురుబ లింగమయ్య కుటుంబాన్ని పరామర్శించి బాధ్యులైన ఎస్‌ఐ సుధాకర్ యాదవ్‌పై చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ టిడిపి నేతలు మాట్లాడుతున్నారన్నారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు బిసిలకు క్షమాపణ చెప్పాలని లేకుంటే యుద్ధం ప్రకటిస్తామని చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. తానకు వ్యతిరేకంగా ప్రచారం చేసినప్పుడు కళ్యాణదుర్గంలో బిసి అని గుర్తుకు రాలేదా అని ఆయన ప్రశ్నించారు. కూటమి పాలనలో జిల్లా వ్యాప్తంగా బిసిలపై 3 ప్రాంతాల్లో అకృత్యాలు జరిగాయని, నాడు వారికి మద్దతుగా యుద్ధం ప్రకటించి ఉంటే సరిపోయేది కదా అని ఆయన సూచించారు. డైవర్ట్ పాలిటిక్స్‌కు టిడిపి నేతలు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. తన హయాంలో వినియోగించిన ఎంపి ల్యాండ్స్ నిధులపై కొందరు ప్రధానమంత్రి మోదికి ఫిర్యాదు చేస్తామని మాట్లాడుతున్నారని, మోదీతోపాటు అంతర్జాతీయంగా సైతం ఫిర్యాదు చేస్తే తాను హర్షిస్తానని ఆయన ఎద్దేవా చేశారు. తాను ఎంపిగా చేసిన అభివృద్ధి మీ ఫిర్యాదుతోనైనా వెలుగులోకి వస్తే తనకు కూడా గుర్తు లేకుండా చేసిన అభివృద్ధి బయటికి వస్తుందని ఆశిస్తున్నానన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆశీస్సులు, జనం దయతో తనకు ఎంపిగా సేవలు చేసే అవకాశం లభించిందని, అన్ని వర్గాలకు తాను న్యాయం చేశానన్న సంతృప్తిని గర్వంగా చెప్పుకోగలనన్నారు. ఇప్పటికైనా టిడిపి నేతలు వాస్తవాలను మాట్లాడితే బాగుంటుందని ఆయన సూచించారు.

# అంతిమాన ఆదర్శం "ఆ నలుగురు"

- ❖ కడసారి యాత్రకు చేయూత
- ❖ అయినవారు కాకపోయినా ఆత్మబంధువులుగా సేవ
- ❖ అనాధ మృతదేహాలకు అంతిమ సంస్కారాలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న ఆ నలుగురు సేవా సమితి







అనాధ మృతదేహం పాడె మోస్తున్న మంజుల వెంకటేష్, ఉత్తమ సేవా అవార్డు అందుకుంటున్న మంజుల వెంకటేష్ (ఫైల్‌ఫోటో), నిరుపేద మహిళకు ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

**గుంతకల్లు, ఏప్రిల్ 10 ప్రభాతవార్త**

*కడుపు చించుకు పుట్టిందొకరు..కాటికి నిన్ను మోసేదొకరు అన్న ఓ సినీ కవి కలము నుండి జాలువారిన అక్షరాలను నిజం చేస్తూ ఆ నలుగురు సేవాసమితి సభ్యులు చేస్తున్న అంతిమ కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి. అయినవారికి అంత్యక్రియలు చేసేందుకు ఆత్మీయులే ఆమడ దూరం వెలుతున్న రోజులివి. ఇక అనాధ మృతదేహాల సంగతి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. దిక్కూ మొక్కు లేక పలు రకాల అనారోగ్యాలతో పలువురు మృతి చెందుతూ వుంటారు. దహన సంస్కారాల సంగతి దేవుడెరుగు అలాంటి వారిని చూసి కనీసం దగ్గరికి రావడానికి కూడా ఎవరూ సాహసించరు. ఇలాంటి నేటి పరిస్థితుల్లో మేమున్నామంటూ ముందుకు వస్తున్నారు "ఆ నలుగురు సేవాసమితి"సభ్యులు. అంతేకాకుండా కరోనా లాంటి భయంకర పరిస్థితుల్లో కూడా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఆత్మ బంధువులుగా సాయం అందించి ప్రశంసలు అందుకున్నారు. ప్రతినిత్యం ఏదో ఒక ప్రాంతంలో అనాధలుగా వున్నవారు మృతి చెందిన విషయం తెలుసుకుని వారి అంతిమ సమస్కారాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.*

### ఓ అనాధ మృతదేహాన్ని చూసి ....

రోడ్డుపై వెళుతూ అనుకోకుండా ఓ అనాధ మృతదేహాన్ని చూశారు మంజుల వెంకటేష్. దహన సంస్కారాలు చేయడానికి ఎవరూ ముందుకు రాకపోవడంతో చలించిపోయారు. దీంతో నలుగురు స్నేహితులు కలిసి చందాల రూపంలో డబ్బులు పోగుచేసుకుని ఆ అనాధ మృతదేహానికి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ ఘటన 2013 జనవరి నెలలో జరిగింది. ఇలాంటి వారికి ఏదో చేయాలని ఆయన అప్పుడే సంకల్పించారు. అప్పటి నుండి దాదాపు మూడేళ్ల పాటు అంటే 2016 వరకు ప్రచారాలకు దూరంగా వుంటూ సేవ చేశారు. అనంతరం వీరు చేస్తున్న కార్యక్రమాలు ఓ తెలుగు దినపత్రిక వెలుగులోకి తెచ్చింది.

### 2018లో "ఆ నలుగురు సేవాసమితి" ఆవిర్భావం

సమాజంలో నలుగురికి సేవ చేయాలన్న సంకల్పంతో 2018లో "ఆ నలుగురు సేవాసమితి"ని స్థాపించారు మంజుల వెంకటేష్. వ్యవస్థాపక అధ్యక్షులుగా ఆయనతో పాటు మరో ముగ్గురు మాత్రమే సమితి సభ్యులుగా వున్నారు. అప్పుడు నలుగురితో ప్రారంభమైన సేవాసమితి నేడు 47 మందికి చేరింది. సమితి స్ఫూర్తితో తాము కూడా సేవ చేయాలని యువతీ, యువకులు ముందుకు రావడం గమనార్హం. తాము నలుగురుతో ప్రారంభించిన సేవాసమితి నేడు యువతి యువకులకు స్ఫూర్తినివ్వడం ఆనందాన్ని ఇస్తోందన్నారు మంజుల వెంకటేష్.

### కరోనా సమయంలో 230 మృతదేహాలకు అంత్యక్రియలు

2019లో కరోనా వైరస్ వ్యాప్తి ప్రపంచాన్ని భయపెట్టింది. రక్త సంబంధీకులు చనిపోతే కూడా దగ్గరికి వెళ్లని దయనీయ పరిస్థితి. అలాంటి భయంకర సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా మేమున్నామంటూ ముందుకు వచ్చారు ఆ నలుగురు సేవాసమితి సభ్యులు. పీపీ కిట్లు ధరించి శవాలను తమ బుజస్కంధాలపై మోస్తూ దహన సంస్కారాలు నిర్వహించి అందరి మన్ననలందుకున్నారు. దాదాపు 230 మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఇప్పటి వరకు దాదాపు 600 పైగా మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించినట్లు వ్యవస్థాపక అధ్యక్షులు తెలిపారు.

### 2020లో మానవతా ధీర అవార్డుకు ఎంపిక

నిస్వార్ధ సేవ చేస్తూ అందరి మన్ననలు పొందిన మంజుల వెంకటేష్ 2020 సంవత్సరంలో "మానవతా ధీర" అవార్డుకు ఎంపికయ్యారు. అప్పటి రాష్ట్ర డిజిపి గౌతమ్‌సవాంగ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఇలాంటి అవార్డులు బాధ్యతను మరింత పెంచుతాయని పేర్కొన్నారు

### నిరుపేదలకు ఆర్థిక సాయం

మానవ సేవే..మాధవ సేవ అని నమ్మే మంజుల వెంకటేష్ నిరుపేదలకు తన వంతు ఆర్థిక సాయం అందిస్తూ వస్తున్నారు. కష్టకాలంలో వున్నారని తన దృష్టికి వస్తే నిమిషం కూడా ఆలస్యం చేయకుండా ఇంటికి వెళ్లి సాయం అందిస్తుంటారు. అలాగే ఆరోగ్యం బాగోలేదనో, పేదరికం దృష్ట్యా విద్యార్థుల ఫీజులు కట్టలేక, ఇంట్లో పరిస్థితి బాగలేదని ఇతర సమస్యలతో తన గడప తొక్కి సాయం అడిగిన ప్రతి ఒక్కరికి తన వంతు సాయం అందిస్తారు. పాత గుంతకల్లులోని దేవేంద్ర అనే యువకుడికి వెన్నెముక ఆపరేషన్ నిమిత్తం సొంత డబ్బు 2 లక్షలు ఆర్థిక సాయం అందించి వారి కుటుంబంలో వెలుగులు నింపడమే అందుకు నిదర్శనంగా చెప్పవచ్చు. అంతేకాకుండా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల శిక్షణ ఇస్తూ వారికి అండగా నిలుస్తున్నారు.

**శ్రీవిద్యారణ్య భారతిస్వామి ఆశీస్సులు**

**మంజుల వెంకటేష్ (ఆ నలుగురు సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు)**



హంపి పీఠాధిపతి శ్రీవిద్యారణ్య భారతిస్వామి వారి ఆశీస్సులతో ముందుకెళుతున్నాను. అలాగే మిత్రులు, శ్రేయోభిలాషులు, మానవతావాదులు కూడా ఆర్థిక తోడ్పాటు అందిస్తూ ముందుకు నడిపిస్తున్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఒక్క పైసా కూడా వృధా కాకుండా సేవా సమితిని నడిపిస్తున్నాము. శ్రీవిద్యారణ్య భారతిస్వామి సహాయ సహకారాలు, సలహాలు సూచనలు నాలో ప్రేరణ నింపాయి. స్వామివారి స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడిచి నాకు వున్నంతలో మరింత మందికి సహృదయంతో సేవ చేయాలన్నదే నా జీవిత లక్ష్యం.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలపై ఎన్ఎంయు ధర్నా

హిందూపురం ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక డిపో ఎదుట నేషనల్ మజ్దూర్ యూనియన్ జోనల్ కార్యదర్శి చెన్నారెడ్డి, రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా రవాణా ట్రాన్స్పోర్ట్ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు గురువారం ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. చెన్నారెడ్డి మాట్లాడుతూ 1/19 సర్క్యులర్ యథావిధిగా అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని, మెరుగైన ఈ హెచ్ ఎస్ విధానాన్ని అమలు చేయాలనీ, మెడికల్ లీవ్ కమిటేషన్ ఇచ్చి ప్రతి నెల జీతం ఇవ్వాలని, మహిళా కండక్టర్ల సమస్యలు పరిష్కరించాలని కోరారు. గ్యారేజ్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలని, మహిళలు కి చైల్డ్ కేర్ సెలవులు ఇచ్చి న్యాయం చెయ్యాలని, అన్ని సమస్యలు పరిష్కారం చెయ్యాలని లేని యెడల రాష్ట్ర కమిటీ ఆదేశాలు పాటించి పెద్దఎత్తున నిరసన కార్యక్రమం చేసి వారు ఆదేశించే ఏ కార్యక్రమము అయినా డిపో కమిటీ చేయడానికి సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ జాయింట్ సెక్రెటరీ విజయలక్ష్మి ,రీజినల్ ఉపాధ్యక్షులు వలి సాబ్, డిపో అధ్యక్షులు రంగనాథ్, కార్యదర్శి వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబా ఫక్రుద్దీన్ , ట్రెజరర్ రవిచంద్ర ,గ్యారేజ్ అధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శి రవికుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మహావీర్ జయంతి వేడుకలు

హిందూపురం టౌన్ ఏప్రిల్ 10 ప్రభాతవార్త

జైన ధర్మానికి చెందిన 24వ తీర్థంకరులు శ్రీ మహావీర్ జైన్ జయంతి వేడుకలు హిందూపురంలో గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక జైన్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర కుమార్, చారుకీర్తి, బాబూలాల్ తదితరుల ఆధ్వర్యంలో కంసల పేట ప్రాంతంలోని జైన ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉదయం నిర్వహించారు. తదుపరి మహావీర్ ప్రతిమతో ఆలయం నుంచి గాంధీ సర్కిల్ వరకు ప్రదర్శన చేపట్టగా జైన సంఘానికి చెందిన మహిళలు, చిన్నారులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మహర్షి వాల్మీకి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా నరేంద్ర


వాల్మీకి యువజన సంఘం ఉపాధ్యక్షుడు నరేంద్ర

లేపాక్షి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా మహర్షి వాల్మీకి యువజన సంఘం ఉపాధ్యక్షులుగా లేపాక్షి మండలానికి చెందిన నరేంద్రను ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు రాష్ట్ర కమిటీ సభ్యులు తెలిపారు. మహర్షి వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రభాకర్, ఉపాధ్యక్షులు మహేష్కుమార్, కార్యదర్శి జక్కల శ్రీనివాసరావు ఈ మేరకు నియామక పత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా నరేంద్ర మాట్లాడుతూ వాల్మీకి యువతను కలుపుకొని వాల్మీకుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. వాల్మీకుల సమస్యల పరిష్కారానికి జిల్లా కమిటీ సభ్యులతో కలిసి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## తిలక్నగర్లో లైన్మెన్పై దాడి

### -ఇద్దరిపై కేసు నమోదు

లేపాక్షి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

మండలంలోని తిలక్నగర్లో ఆసిఫ్, అతని తల్లి షాహినలు విద్యుత్శాఖ లైన్మెన్ శివారెడ్డిపై దాడి చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. ఆసిఫ్ అనే వ్యక్తి తన ఇంటికి సంబంధించిన కరెంట్ బిల్లును గత కొన్ని నెలలుగా చెల్లించలేదు. పలుమార్లు లైన్మెన్ వారికి బిల్లు కట్టమని తెలియచేసినా ప్రయోజనం లేకుండా పోయింది. దీంతో బుధవారం వారి ఇంటికి విద్యుత్ కనెక్షన్ కట్ చేశారు. ఈ నేపథ్యంలో ఆసిఫ్ రాత్రి యధావిధిగా విద్యుత్ కనెక్షన్ తీసుకున్నాడు. గురువారం ఉదయం విషయం తెలుసుకున్న లైన్మెన్ వారి ఇంటికి వెళ్లి విద్యుత్ కనెక్షన్ను కట్ చేస్తే మీరు ఏ విధంగా తీసుకున్నారని ఆసిఫ్ను నిలదీశారు. దీంతో ఆసిఫ్ కోపోద్రిక్తుడై అతని తల్లి షాహినతో కలిసి లైన్మెన్ శివారెడ్డిపై దాడి చేశారు. ఈ మేరకు శివారెడ్డి పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దీంతో దాడికి పాల్పడ్డ వారిపై ఎస్ఐ కేసు నమోదు చేశారు.

## అక్రమంగా ఫీజులు వసూలు చేస్తున్న స్కూళ్లను సీజ్ చేయాలి

గుత్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త


వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

గుత్తి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాలు విద్యార్థుల నుండి అక్రమంగా పెద్ద మొత్తంలో డొనేషన్లు, ఫీజులు వసూలు చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షుడు వినోద్కుమార్ ఆరోపించారు. ఈ మేరకు యాజమాన్యాలు తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేయిస్తున్నారని విమర్శించారు. వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం ఎంఇఒ రవినాయక్కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మధు, తన్వీర్, షమీర్, వెంకటసాయి, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహావీర్, డాక్టర్ శామ్యూల్ జయంతి వేడుకలు

గుత్తి, ఏప్రిల్ 10 ప్రభాతవార్త



నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆ ద్ఫ్వ ర్యం లో గురువారం మహావీర్ జయంతి, హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హానిమన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అహింసను ప్రబోధించిన మహావీరుడి బోధనలు ప్రజల్లో చైతన్యం కలిగించాయన్నారు. అలాగే హోమియో వైద్యం ద్వారా ప్రజలకు డాక్టర్ శామ్యూల్ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు స్వర్ణాంబ, కార్యదర్శులు రామ్మోహన్, కుళ్లాయిబాబు, నాయకులు నారాయణరెడ్డి, గోవిందప్ప, శామ్యూల్, దేవదాస్, చెన్నారెడ్డి, షెక్షావలి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతోత్సవ కార్యక్రమం

కొత్తచెరువు ఏప్రిల్ 9 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి గణేష్ సర్కిల్ నియర్ హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో గల డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం షాదీ మహల్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం ఉదయం 10 గంటలకుశ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే 199 జయంతోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి నిర్మల జ్యోతి తెలిపారు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటములకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమానికి బీసీ సంఘ నాయకులు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు.

## గొడిశెలపల్లిలో 7వ పౌష్టికాహార పక్షోత్సవం..

డి.హీరేహాళ్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:


అవగాహన కల్పిస్తున్న సూపర్వైజర్ బి. నాగరత్న

డి . హీ రే హా ళ్ మండల పరిధిలోని గొడిశెలపల్లి గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో గురువారం 7వ పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సూపర్వైజర్ బి.నాగరత్న 1000రోజుల సంరక్షణ గురించి వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మొదటి 1000రోజుల (గర్భస్త దశ నుండి 2సంవత్సరాల వరకు)సంరక్షణపై శ్రద్ధ హించాలన్నారు. లబ్దిదారులు స్వయంగా తమంతట తామే పోషణ్ ట్రాకర్లో నమోదు చేసుకునే విధానం పట్ల ప్రచారం చేయాలన్నారు. కమ్యూనిటి ఆధారిత నిర్వహణ కార్యక్రమం(సిఎంఏఎం) అమలు చేయడం ద్వారా పిల్లాల్లో ఊబకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేసుకునేలా చేయాలని, ఈ విషయాలపై తల్లులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో వక్తృత్వ, క్విజ్ పోటీలు

రాయదుర్గం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:



కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి.

పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బిఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గురువారం వక్తృత్వ మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు డాక్టర్ టి.విజయలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ చేసినటువంటి కృషి, ఆయన పడినటువంటి కష్టాలు మరియు మనకు స్వాతంత్రంగా నివస్తున్నామంటే దానికి కావలసినటువంటి హక్కులు, ఇతర రూల్స్ గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన చేసిన కృషిని వర్ణించారు. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. అపంతనం ఎన్ఎస్ఎస్ పిఒ డాక్టర్ ఏ.ఎర్రన్న, బి.అకుల్రెడ్డిలు మమాట్లాడుతూ విద్యార్థులు రాజ్యాంగ సృష్టికర్త చేసినటువంటి కృషిని మీరు అలవర్చుకొని భావి భారత పౌరులుగా ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సీనియర్ అధ్యాపకులు కే.వీరేష్, ఎస్.ఆదిల్ బాష, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## గడ్డి తింటూ విన్నూత నిరసన తెలిపిన శ్రీరామిరెడ్డి తాగునీటి కార్మికులు

కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:


నిరసనలు తెలుపుతున్న శ్రీరామిరెడ్డి కార్మికులు

పట్టణంలో స్థానిక శ్రీరామిరెడ్డి తాగునీటి పంప్హౌస్ వద్ద శ్రీరామిరెడ్డి కార్మికులు సమ్మె గురువారంకు ఐదువ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా కార్మికులు, సిఐటియూ నాయకులు గడ్డి, ఆకులు తింటూ వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. అనంతరం సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి అచ్యుత్ ప్రసాద్ మాట్లాడుతూ కార్మికులు సమ్మె చేపట్టి ఐదు రోజులు కావస్తున్న అధికారుల్లో ఆత్రం చలనం రావడం లేదని, నామ మాత్రంగా జీతాలు చెల్లిస్తామని హామీ ఇవ్వడమే తప్ప ఆచరణలో కనిపించడం ఇవ్వడమే తప్ప ఆచరణలో కనిపించడం లేదన్నారు. తినడానికి తిండి లేకుండా పోయిందని, అందుకే గడ్డి తింటూ బ్రతికే పరిస్థితులను ప్రభుత్వం కల్పించిందని కార్మికుల ప్రభుత్వంకు కార్మికులపై కనీసం కనికరం లేకుండా పోయిందన్నారు. కాంట్రాక్టర్ కడుపు నింపుతూ కార్మికుల పొట్టకొడుతున్న ఈ కూటమి ప్రభుత్వంపై ప్రజలందరూ కలిసికట్టుగా ఆందోళనలు వ్యక్తం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కార్యదర్శి రంగనాథ్, ఎస్ఎఫ్ఐ నాయకుడు భవిత్, శ్రీరామిరెడ్డి యూనియన్ కోశాధికారి వన్నూరుస్వామి, తాలుకా అధ్యక్షుడు పి.నరేష్, అల్లాబకాష్, చిత్తప్ప, గురుమూర్తి, జి.వెంకటేశులు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వ్యవసాయ పనిముట్లు పంపిణీ

### వ్యవసాయ అధికారి మంజునాథ్

అమరాపురం ఏప్రిల్ 10 ప్రభాతవార్త


పనిముట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం వ్యవసాయ కార్యాలయం వద్ద గురువారం మండల పరిధిలో తమ్మడేపల్లి, వ ంద్ద న కుంట, హాలుకూరు గ్రామాలకు చెందిన రైతులకు రాయితీతో పిచికారి చేసే స్ప్రేయర్ లను వ్యవసాయ అధికారి మంజునాథ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ మండలంలో సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల కోసం అర్హత గల రైతులు రైతు సేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు, స్ప్రేయర్లు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ.ఈ.ఓ. అమర్నాథ్రెడ్డి, రైతుసేవకేంద్రం అధికారులు రఘునాథ్, మహాలక్ష్మి, రంగనాథ్ మరియు రైతులు నాగరాజు బంగారప్ప పాల్గొన్నారు

## లారీ కారు డీ ఇద్దరికీ తీవ్ర గాయాలు

పెనుకొండ ఏప్రిల్ 10 ప్రభాతవార్త


రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మధు

మండల పరిధిలోని జాతీయ రహదారిపై పులేఖమ్మ దేవాలయం సమీపంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. ధర్మావరంకు చెందిన చీరల వ్యాపారులు మధు మహేష్ లు ధర్మావరం నుండి సిద్లగట్టకు కారులో పోతుండగా బెంగళూరు వైపు వెళ్తున్న లారీని వెనుక వైపు నుండి కారు బ్రేక్ ఫెయిల్ కావడంతో ఢీకొనడంతో ప్రమాదం జరిగింది ప్రమాదంలో మధు మహేష్ లు తీవ్రంగా గాయపడ్డగా కార్ డ్రైవర్ శ్రీనివాస్ కు స్వల్ప గాయాలు అయ్యాయి ప్రమాద జరిగిన వెంటనే స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు ప్రమాద స్థలం చేరుకొని బాధితులను ప్రభుత్వాసుపత్రికి తరలించారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


ప్రమాదంలో గాయపడ్డ మహేష్

# భారీగా పడిపోయిన ఎండు మిర్చి ధర..!

**- పొలాలు, మార్కెట్ యార్డులో పేరుకుపోతున్న మిరప రాశులు - నెల క్రితం వరకు క్వింటాల్ రూ.38వేలు..ఇప్పుడు రూ.18వేలు**

**- ఎకరాకు రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టిన రైతులు - ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఆదుకోవాలని వేడుకోలు**



ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎండు మిరప రాశుల దృశ్యం, మిరప రాశులను శుద్ధి చేస్తున్న మహిళా రైతుల దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

ఎండు మిరప ధర భారీ పతనమై రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఏ మార్కెట్కు వెళ్లినా గిట్టుబాటు ధర లభించని పరిస్థితులు ఉండటంతో రైతులు పండించిన పంటను పొలాలు, ఇళ్లవద్ద, మార్కెట్ యార్డు ఆవరణంలో రాశులుగా పోసుకొని పడిగాపులు పడుతున్నారు. నెల, రెండు నెలల క్రితం వరకు బ్యాడిగ, డబ్బీ రకాల మిరప ధర క్వింటాల్ 30 నుంచి 38 వేల రూపాయలు వరకు ఉండగా ప్రస్తుతం 15వేల నుంచి 18వేల మధ్యలో ఉందని రైతులు వాపోతున్నారు. వివరాల్లోకి వెళితే...

అనంతపురం జిల్లాలో తుంగభద్ర హైలెవెల్ కెనాల్, గుంతకల్లు బ్రాంచి కెనాల్, హంద్రీనీవా తోపాటు బోర్లు బావులక్రింద 40 నుంచి దాదాపు 48వేలఎకరాల వరకు ఎండు మిరప పంట సాగు అయిందని అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే పంటకోతలు దాదాపు పూర్తికాగా పంటను అమ్ముకుందామనుకునే సమయంలో ధర సగానికి సగం పడిపోయిందని రైతులు వాపోతున్నారు. బ్యాడిగ, హుబ్లీ తదితర మార్కెట్లకు పలువురు రైతులు వేల రూపాయలు ట్రాన్స్పోర్టుకు ఖర్చు పెట్టుకొని పంట అమ్ముకోవడానికి వెళ్లి అక్కడి ధరలు చూసి వెనుదిరినట్లు తెలుస్తోంది. పంటను పొలాలు, ఇళ్లవద్ద, ఉరవకొండ మార్కెట్ యార్డు ఆవరణంలో నిల్వ ఉంచుకొని మంచి ధర కోసం పగలు, రాత్రి పడిగాపులు పడుతున్నారు. అప్పులు చేసి ఎకరాకు పెట్టుబడికే 1.20 లక్షల నుండి 1.5 లక్షల రూపాయల వరకు ఖర్చు పెట్టామని తీరా పంట చేతికందని అమ్ముకుందామనుకుంటే ధర భారీగా పతనమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ఏడాది బ్యాడిగ, డబ్బీ రకాలు క్వింటాల్ 36 నుంచి 38వేల రూపాయల వరకు ధర పలికాయని తీరా పంట చేతికందిన తరువాత ఇప్పుడు సగానికి సగం 16 నుంచి 18వేల రూపాయలకు పడిపోయిందని అంటున్నారు. ఉరవకొండ ప్రాంతానికి చెందిన అనేక మంది రైతులు పంటను కర్నాటక రాష్ట్రానికి తరలించి అక్కడ ఏసీ గోదాముల్లో వేల రూపాయలు పెట్టి నిలువ ఉంచడానికి తరలిస్తున్నారు.

### ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్న రైతులు:

ఎండు మిర్చి ధర అమాంతం పడిపోయిందని ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని ఆదుకోవడానికి చర్యలు చేపట్టపోతే తీవ్రంగా నష్టపోతామని పలువురు రైతులు అంటున్నారు. పంటకు గిట్టుబాటు ధర వచ్చే వరకు నిల్వ ఉంచుకోవడానికి కూడా సరైన సౌకర్యాలు లేవని కర్నాటక ప్రాంతంలోని ఏసీ గోదాములకు తరలించుకోక తప్పడంలేదంటున్నారు. ఇటీవల ఉన్నఫలంగా వర్షం పడుతోందని పంట పాడవ్వకుండా, రంగు మారకుండా కాపాడుకోవడానికి అష్టకష్టాలు పడాల్సి వస్తోంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సామాజిక బాధ్యతతో విధులు నిర్వర్తించండి....

### ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వ విప్ కాలవ సూచన...


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ కాలవ

రాయదుర్గం, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:

సమాజసేవ కంటే మించింది మరొకటి లేదని ప్రభుత్వ ఉపాధ్యాయులకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు సూచించారు. పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గురువారం పాఠశాల విద్యా వ్యవస్థ పునర్నిర్మాణంపై జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుదూ ప్రభుత్వ ఉపాధ్యాయులపై సామాజిక బాధ్యత ఎంతో ఉందన్నారు. అందుబాటులో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొంటూనే విద్య వ్యవస్థను మెరుగుపర్చుకోవాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయులపై తమ ప్రభుత్వానికి అపారమైన గౌరవం ఉందని గుర్తు చేశారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా ఓ కుటుంబ వాతావరణంలో నడవాల్సి ఉందన్నారు. అప్పుడే ఉన్నత ప్రమాణాల సాధన దిశగా పయనించే అవకాశం ఉందని వివరించారు. ఎంతో క్లిష్టతరమైన పోటీ పరీక్షల్లో ప్రభుత్వ ఉద్యోగం సాదించారంటేనే మీలో ఎంతో ప్రతిభ దాగుందని రుజువైందన్నారు. అంతటి ప్రతిబాపాటవాలు కలిగిన ఉపాధ్యాయుల చేతుల్లోనే రేపటి పౌరుల బంగారు భవిష్యత్ ఆధారపడిందన్నారు. సమాజాభివృద్ధికి ఉపయోగపడే అత్యుత్తమ వ్యక్తులుగా వారిని తీర్చి దిద్దాలని సూచించారు. వెనుకపడ్డ ప్రాంతంలో అభివృద్ధి చేయాల్సి ఉన్నది ఎంతో ఉందన్నారు. మానవ సేవనే పరమావదిగా భావించి ఆర్డీటి ఫాథర్ ఫెర్రర్ ఈ ప్రాంతాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. ఎంతో దృఢ సంకల్పం, పట్టుదలతో వేలమందికి ఉపయోగపడేలా సేవలందించి స్పూర్తిదాతగా నిలిచారన్నారు. ప్రతి రోజు ఎంతమేర పనిచేశామో, ఎక్కడ ఇంకా వెనుకపడ్డామో తప్పక సమీక్షించుకోవాలన్నారు. తాను మాత్రం రాత్రి పడుకోబోయే ముందు ఆ రోజు ఏమిచేశామో తప్పక సమీక్షించుకోవాలన్నారు. తాను మాత్రం రాత్రి సదేరోబోయే ముందు ఆరోజు ఏమిచేశామో, ఇంకా మరుసటి రోజు ప్రాధ్యానత క్రమంలో ఏమి చేయాలో పునరాలోచించుకుంటానని తెలియజేశారు. ఎంతో మంది వారి ఆరోగ్యాన్ని సహితం లెక్కచేయక నిరంతరం సమజాభివృద్ధికి జీవితాన్ని దారపోశారన్నారు. అలాంటి గొప్ప వ్యక్తుల జీవితాలను ఆదర్శగా తీసుకుని సమాజాభివృద్ధికి పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు నాగమణి, వెంకట రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## పెనుగొండ డిఎస్పీగా నరసింగప్ప

పెనుకొండ ఏప్రిల్ 10 ప్రభాతవార్త

పెనుగొండ డిఎస్పీగా నరసింగప్ప ను నియమించినట్లు పోలీసు శాఖ ఉత్తర్వులు విడుదల చేసింది పెనుకొండ డిఎస్పీగా పనిచేస్తున్న వై వెంకటేశ్వర్లు బదిలీ కావడంతో ఆయన స్థానంలో నరసింగప్ప నియమితులయ్యారు వెంకటేశ్వర్లు విజయవాడ లో విజయవాడలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లకు బదిలీ అయ్యారు నరసింగప్ప తిరుపతిలోని ఎస్సీ ఎస్టీ సెల్ విభాగంలో పనిచేస్తూ పెనుగొండకు బదిలీ అయ్యారు గతంలో ఆయన పట్టణంలో సిఐ గా పని చేశారు

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ను సన్మానించిన జై భీమ్ యువజన సంఘం

### -మాల కమ్యూనిటీ హాల్కు రూ.25 లక్షలు మంజూరు చేయడంపై కృతజ్ఞతలు


రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ను శాలువాకప్పి సన్మానించిన జై భీమ్ యువజన సంఘం, మాలలు

ఉరవకొండ, ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థ్ిక మంత్రి పయ్యావుల కేశవ్ను జై భీమ్ యువజన సంఘం సన్మానించింది. ఉరవకొండ పట్టణంలో ఎస్సీ మాల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 25 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకుగాను గురువారం సాయంత్రం జిల్లా కేంద్రం అనంతపురంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. మాలల దీర్ఘకాలిక కలను సాకారం చేశారని రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు విశ్రాంత ఉపాధ్యాయులు తమ్మన్న, అధ్యక్షులు లేపాక్షి, కార్యదర్శి ఎం.ఎం.రాజేష్, సహ కార్యదర్శి తేజ, ఉపాధ్యక్షులు సోమశేఖర్, కోశాధికారి గంగోల రాజు, కార్యనిర్వాహక సభ్యులు సూర్యనారాయణ, మోహన్, సునీల్, బాలు, అజిత్, ప్రేమ్కుమార్, దిలీప్, సన్నీ, ఓబులేసు, కృష్ణ, సుధాకర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన వంట గ్యాస్ , పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలి


సిలిండర్లతో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

పుట్టపర్తి రూరల్ మార్చి 10 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం పెంచిన వంట గ్యాస్ , పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో గురువారం పుట్టపర్తి గణేష్ కూడలిలో ఖాళీ సిలిండర్లు నెత్తిన పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈ ఎస్ వెంకటేష్ ప్రాంతీయ కార్యదర్శి బ్యాళ్ళ అంజి మాట్లాడుతూ పెరిగిన గ్యాస్ ధరలను భరించలేమని సిలిండర్లను నెత్తి మీద మోస్తూ గణేష్ సర్కిల్ లో ఉన్న వినాయకని చుట్టూ ప్రదర్శిస్తూ నిరసన చేయడం జరిగిందని పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు పెనుభారం గా మారిన వంటగ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఒకే సారీ 50 రూపాయలు పెంచి ప్రజలపై పెనుభారం పడిందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఐక్యంగా ప్రజలందరూ కలిసి ఉద్యమించాలని కోరారు. దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం, గ్యాస్ సిలిండర్ల పైన పెంచిన 50 రూపాయలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గ ప్రజలు, పేదలు మోయలేని విధంగా భారాన్ని పెంచారని, ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యవసర వస్తువుల ధరలు నిరంతరం పెరుగుతూనే ఉన్నరని, డీజిల్. పెట్రోల్ ధరలు కూడా రెండు రూపాయలు చొప్పున తగ్గించాలని, విద్యుత్ బిల్లులను విపరీతంగా పెంచుతూనే ఒకవైపు పేద బడుగు బలహీన వర్గ ప్రజలు నిలువను దోచేస్తున్నారన్నారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంపరించుకోవాలని డీజిల్ ,పెట్రోల్ ,ధరలను, రెండు రూపాయలు చొప్పున తగ్గించాలని, డిమాండ్ చేశారు. ఆ విధంగా చేయని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేద ప్రజలను రైతులను కార్మికులను కలుపుకొని పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం కొత్తచెరువు మండల కార్యదర్శి అంకె ముత్యాలు వ్యవసాయ కార్మిక సంఘం కోశాధికారి సాకే వెంకటేష్, రమాదేవి ఐద్వా సంఘం నాయకురాలు శ్రావణి, పార్టీ సభ్యులు భాష, సరస్వతి, ప్రమీల, శిరీష, మంజుల, నూర్జహాన్, శోభ, పద్మావతి, కొల్లాయమ్మ, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన రంగ మహల్ ఓనర్ శ్యాంసుందర్రెడ్డి

### -మంత్రికి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేసిన శ్యాంసుందర్రెడ్డి

గోరంట్ల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త


మంత్రికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న శ్యాంసుందర్రెడ్డి

పట్టణంలోని 4వవార్డు పరిధిలోని 4వ సచివాలయం వద్ద గురువారం జరిగిన కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమాల సందర్భంగా రాష్ట్ర బిసి సంక్షేమ శాఖామంత్రి సవితమ్మను గోరంట్ల పట్టణంలోని రంగ మహల్ ఫంక్షన్హాల్ యజమాని, హైకోర్టు లాయర్ లేట్ శంకర్రెడ్డి కుమారుడు ముంబైలోని ఇండజ్ ల్యాండ్ బ్యాంకు చైర్మన్ శ్యాంసుందర్రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రికి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఇందులో భాగంగా శ్యాంసుందర్రెడ్డి యోగక్షేమాలపై మంత్రి స్నేహపూర్వకంగా చర్చించారు.

## మోడల్ స్కూల్ అడ్మిషన్ కొరకు ఈ నెల 21న ప్రవేశ పరీక్ష

**ఈనెల 20 తేదిన జరగాల్సిన ప్రవేశ పరీక్ష 21వ తేదీకి మార్చబడినది**

కొత్తచెరువు ఏప్రిల్ 10 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు రాష్ట్రంలో 164 ఆదర్శ పాఠశాలలో 202526 విద్యా సంవత్సరానికి ఆరో తరగతిలో విద్యార్థులు అడ్మిషన్ల ప్రవేశ పరీక్ష కొరకు అప్లై చేసుకున్న విద్యార్థులు ఈనెల 20వ తేదీ జరగాల్సిన ప్రవేశ పరీక్ష ఈస్టర్ పర్వదినం కారణంగా 21వ తేదీ కి మార్పు చేయబడినది ఈ విషయాన్ని విద్యార్థులు గమనించాలని డీఈవో జీ కృష్ణప్ప ఒ ప్రకటనలో తెలిపారు ఈ ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించబడును విద్యార్థులు హాల్ టికెట్లు కొరకు www cse.ap gov.in లేదా www. apma.ap cfss.in వెబ్ సైట్ నుండి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.

04ATP10_04ATP10.qxd 10-04-2025 PM 11:26 Page 1



# ఎమ్మెల్యే దగ్గుపాటి నివాసానికి.. ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీం

### - గ్రజమాలతో స్వాగతం పలికిన ఎమ్మెల్యే దగ్గుపాటి - దగ్గుపాటి ఇంటికి తరలివచ్చిన ఎమ్మెల్యేలు
### - జిల్లా రాజకీయాలు, ఇతర అంశాలపై చర్చించుకున్న నాయకులు


మంత్రికి గజమాలతో స్వాగతం పలుకుతున్న టిడిపి నేతలు


మంత్రిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే తదితరులు


మంత్రితోపాటు విందులో పాల్గొన్న టిడిపి నేతలు

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఇంట గురువారం సందడి వాతావంం నెలకొంది. జిల్లా పర్యట నలో భాగంగా ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర అనంతపురం రాగా ఎమ్మెల్యే దగ్గుపాటి ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లారు. ఎమ్మెల్యే దగ్గుపాటితోపాటు స్థానిక టీడీపీ నాయకులు గజమాలతో స్వాగతం పలికారు. అలాగే రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు, మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్‌తోపాటు ముఖ్య టీడీపీ నాయకులు ఎమ్మెల్యే ఇంటికి వచ్చారు. దీంతో అక్కడ సందడి వాతావరణం కనిపించింది. మంత్రితో పాటు ఎమ్మెల్యేలంతా అల్పాహార విందులో పాల్గొన్నారు. అనంతరం వారు దగ్గుపాటి నివాసంలో జిల్లా రాజకీయాలు, అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించుకున్నారు. మంత్రి రాకతో దగ్గుపాటి ఇంటి వద్ద ఒక సందడి కనిపించింది. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ గౌస్ మోద్దీన్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజకీయాల్లోకి వచ్చే ఆలోచనే లేదు స్వార్థపరుల కుట్ర ఇది

### నా అభిప్రాయం తెలుసుకోకుండా వార్తలు వ్రాయడం సబభా

పెనుకొండ ఏప్రిల్ 10 ప్రభాతవార్త
రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన తనకు లేదని పట్టణంలో వెలసిన ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం, షిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శిల్పా తెలిపారు. పట్టణంలో శివ సాయి మందిరంలో గురువారం ఆమె విలేకరులతో మాట్లాడారు. రాజకీయాలలోనికి రావాలని ఆసక్తి తనకు లేదన్నారు సమాజసేవ ఆధ్యాత్మిక చింతనే తన లక్ష్యమని స్పష్టం చేశారు. దివంగత శ్రీ కాళేశ్వర స్వామి శిరిడి సాయి గ్లోబల్ ట్రస్ట్ ను నిర్మించింది కేవలం సమాజ సేవ కోసమేనని గుర్తు చేశారు. ఆయన ఆశయాల కోసం తాను నిరంతరం కృషి చేస్తున్నామన్నారు గతంలో పట్టణంలో సిసి రోడ్లు డ్రైనేజీలు వీధి దీపాలు ఏర్పాటు చేయడం త్రాగునీటి సౌకర్యం కల్పించడం సామూహిక వివాహాలు జరిపించ డం వైద్య శిబిరాలు నిర్వహించడం పేద విద్యార్థుల చదువుల కోసం ఆర్థిక సహాయం అందజేయడం. వంటి ఎన్నో సమాజ సేవా కార్యక్రమాలు చేయ డం జరిగిందన్నారు. కరోనా సమయంలో రోగులను పెద్ద ఎత్తున ఆదుకో వ డం జరిగిందన్నారు. ఇటీవల పట్టణంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు సైతం పోలీస్ శాఖకు విరాళం అందజేయడం జరిగిందన్నారు . శివ సాయి మంది రంలో నవ్య శ్రీ ఉచిత కంటి ఆసుపత్రి నెలకొల్పి నిరంతరం కంటి చికిత్సలు ఆపరేషన్లు చేయించడం జరుగుతున్నదన్నారు. ఇలా సమాజ సేవలో తరించడమే తనకు ఆనందంగా ఉందన్నారు. ప్రశాంతంగా ఆధ్యాత్మిక చింత నతో సమాజ సేవలో ఉన్న తనపై బురదజల్లే కార్యక్రమంలో భాగంగానే తన అ భిప్రాయం తెలుసుకోకుండా ఒకదిన పత్రికలో తాను ఓ పార్టీలో చేరిపో తు న్నట్లు కథనాలు రాయడం బాధాకరమన్నారు స్వార్థపరులు తమ పబ్బం గడుపు కునేందుకు తనపై ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం బాధాకరం అన్నారు తాను ఎప్పుడు రాజకీయాల గురించి ప్రస్తావిం చలేదన్నారు. తన వంతు పట్టణాభివృద్ధికి సమాజ సేవకు నిరంతరం కృషి చేయడమే తన బాధ్యత అన్నారు

# స్వయం ఉపాధి కూటమి లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

**( మొదటి పేజీ తరువాయి )** పథకం ద్వారా ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, ఉచిత ఇసుకను అందజేస్తున్నామని, ఈ ఏడాది పాఠశాలలు తెరిచే సమయానికి తల్లికి ఎంత మంది పిల్లలు వుంటే అంతమందికి 15 వేలు చొప్పున అందించేలా తల్లికి వందనం పథకాన్ని అమలు చేయనున్నామని త్వరలోనే మహిళకు ఉచిత ఆర్టీసి ప్రయాణం కల్పిస్తున్నామని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు 20 వేలు అందిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతూ రాష్ట్రంలో పరిపాలనను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గాడిన పెడుతూ ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు.

**సంక్షేమం, అభివృద్ధే కూటమి లక్ష్యం :**

సంక్షేమంతో పాటు రాష్ట్రంలో అభివృద్ధిలో దూసుకు పోతోందని అదేవిదంగా గోరంట్ల మండల వ్యాప్తంగా ఇప్పటికే 7.65 కోట్ల రూపా యలతో 81 సిసి రోడ్లు పూర్తి చేశామని, 77 గోకులం షెడ్లు పూర్తి చేశామని, అదేవిధంగా బిసి హాస్టల్ మరమ్మతు కోసం 27 లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా 7 లక్షల రూపాయలు సీఎంఆర్ఎఫ్ చెక్కులు భాదితులకు అందచేశామని, జలజీవన్ మిషన్‌లో భాగంగా 14 కోట్ల రూపాయలతో మండలం వ్యాప్తంగా ఇంటింటికి తాగునీరు అందిస్తామని తెలిపారు. మండలం వ్యాప్తంగా 13 లక్షల రూపాయల నిధులతో 42 పశువుల తాగునీటి తొట్లను నిర్మిస్తున్నామన్నారు. బిసి కార్పోరేషన్ ద్వారా 93 మందికి స్వయం ఉపాధి కల్పిస్తున్నామన్నారు. కెజిబివి హాస్టల్ మరమ్మతు కోసం 1.50 కోట్ల రూపాయలు కేటాయించమన్నారు. త్వరలో కోర్నిపల్లి నుండి గుంటిపల్లి గ్రామం వరకు, అదేవిధంగా ఎర్రయ్యగారిపల్లి నుండి మేరెడ్డిపల్లి గ్రామం రోడ్డు పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు.

**వైసిపి నాయకులతో అభివృద్ధిపై చర్చకు సిద్ధం :**

రాష్ట్రంలోను, పెనుకొండ నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల అభివృద్ధి, గత వైసిపి 5 సంవత్సరాల అభివృద్ధిపై చర్చకు సిద్ధమని మంత్రి సవితమ్మ సవాల్ విసిరారు. పెనుకొండ నియోజకవర్గం వైసిపిలో వలస పక్షులు వస్తుంటాయి పోతుంటాయని వలస పక్షలు గురించి ఆలోచించే పని లేదని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, పట్టణ కన్వీనర్ రఘునాథ్‌రెడ్డి, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, ఎంపిడిఒ నరేంద్రకుమార్, తహశీల్దార్ మారుతిప్రసాద్, ఐకెపి ఎపిఎం కృష్ణవేణి, బాలకృష్ణచౌదరి, నరేష్, నాగేనాయక్, బెల్లాలచెరువు చంద్ర, అశ్వర్థరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మినారాయణ, జనసేన నాయకులు సురేష్, కిషోర్‌రాయల్, గుమ్మయగారిపల్లి హరి, వృషభ, చాంద్‌బాష, తిరుపాల్, జయరాం, ఎస్‌వి నారాయణ, హరీష్‌రెడ్డి, గిరిధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే ముఖ్యం...


సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ.


ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర.

**( మొదటి పేజీ తరువాయి )** విధానంతో ప్రతి బాటిల్ ను ట్రాక్ చేస్తూ అవినీతికి తావు లేకుండా చేస్తున్నాం.తక్కువ ధరలో మద్యం అందించేందుకు ప్రయత్నం చేస్తున్నాం.జగన్ పాలనలో 99 వేల కోట్ల క్యాష్ అండ్ క్యారీ విధానంలో అమ్మకాలు చేశారు.కూటమి పాలనలో అన్ని షాపుల్లో డిజిటల్ పేమెంట్ అందుబాటులో ఉంచాం.నవోదయం 2.0 ద్వారా నాటు సారా నిర్మూలనకు శ్రీకారం చుట్టాం. కియాతో ఉమ్మడి అనంతపురం జిల్లా రూపురే ఖల్ని నారా చంద్రబాబు మార్చారు.ఉమ్మడి అనంతపురం జిల్లా హార్టికల్చర్ మంచి ఫలితాలు సాధించుచున్నదని తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో శ్రీ సత్య సాయి జిల్లా తలసరి ఆదాయంలో కోస్తా జిల్లాలతో పోటీ పడుతున్నదని తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు మాట్లాడుతూ గత ప్రభుత్వం నాణ్యమైన మందులేకుండా సరఫరా చేయడం జరిగిందని దాన్ని తాగి కొందరు మతిస్థిమితి కోల్పోవడం జరిగిందని తెలిపారు. దాచుకోవడం దోచుకోవడం జరిగిందని తెలిపారు. ప్రస్తుత కూట మి ప్రభుత్వం 99 రూపాయలు నుంచి నాణ్యమైన మందు సరఫరా చేయుచున్నదని తెలిపారు రెండు ఎకరాల విస్తీర్ణంలో ఒక కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో రెండు గో గోడౌంలో నిర్మించడం జరిగిందని శ్రీ సత్య సాయి జిల్లాలో అన్ని నియోజకవర్గాలకు అన్ని మద్యం షాపులకు ఇక్కడి నుంచి మద్యం సరఫరా జరగడం తెలిపారు. ఈ గోడంలు నిర్మించడం వల్ల సుమారు వందమందికి ప్రత్యక్షంగా ఉపాధి దొరుకుతుంది 60 నుండి 70 వరకు మద్యం సరఫరా సంబంధించిన వాహనాల యజమానులకు ఉపాధి లభిస్తుంది తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వంలో లేని విధంగా బీసీ సంక్షేమానికి 48 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి, ఎక్సైజ్ జాయింట్ కమిషనర్ అనసూయ దేవి, ఎక్సైజ్ డిసి నాగ మద్దయ్య, ఆర్డీవో సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# భర్తను కడతేర్చిన భార్యకు జీవితఖైదు - రూ. వెయ్యి జరిమానా

### - అనంతపురం అడిషనల్ 7వ సెషన్స్ జడ్జి కోర్టు తీర్పు వెలువరింపు
### - పి.పి, దర్యాప్తు అధికారి, కోర్టు కానిస్టేబుళ్లను అభినందించిన జిల్లా ఎస్పి పి.జగదీష్

అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త
అనంతపురం జిల్లా యల్లనూరు మండలం శింగవరం గ్రామానికి చెందిన బత్తిని సుమకుమారిని దాదాపు 17 సంవత్సరాలు క్రితం స్థానిక అశోక్‌నగర్‌కు చెందిన రాజేంద్రప్రసాద్‌కు ఇచ్చి వివాహం చేశారు. వీరి కాపురం కొన్ని రోజులు సవ్యంగా జరిగింది. వీరికి ఇద్దరు కూతుర్లు వున్నారు. భార్య అక్రమ సంబంధం భర్తకు తెలిసి మందలించాడు. భర్తను అడ్డు తొలగించుకునేందుకు 2021 నవంబర్ 2వతేదీ రాత్రి 7 గంటల సమయంలో వారి ఇంటిలోనే బత్తిని సుమకుమారి తన భర్తను రోకలిబండతో కొట్టగా అక్కడికక్కడే చనిపోయాడు. హతుని అన్న విజయ్‌కుమార్ ఫిర్యాదు మేరకు 2021 నవంబర్ 2న అప్పటి అనంతపురం ఒకటవ పట్టణ సిఐ ప్రతాప్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతపురం అడిషనల్ 7వ సెషన్స్ జడ్జి కోర్టులో చార్జిషీటు దాఖలు చేశారు. ఈ కేసులో జడ్జి హరిత 15 మంది సాక్షులను విచారించి నేరం రుజువైనందున గురువారం ముద్దాయికు జీవిత ఖైదు జైలు శిక్ష, 1000 రూపాయలు జరిమానా విధించారు. కేసును పిపి నాగరాజబాబు ప్రాసిక్యూషన్ తరపున వాదించారు. జిల్లా ఎస్.పి జగదీష్ ఆదేశాల మేరకు కోర్టు మానిటరింగ్ సిస్టం సిఐ వెంకటేష్‌నాయక్, అనంతపురం వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్‌యాదవ్ పర్యవేక్షణలో కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఏఎస్ఐ సునీల్‌కుమార్ ల ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుళ్లు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరచి నిందితులకు శిక్ష పడేందుకు తమ వంతు కృషి చేశారు. వీరందరినీ జిల్లా ఎస్పి అభినందించారు.

# ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఇంటికి మంత్రి కొల్లు రవీంద్ర


మంత్రి కొల్లు రవీంద్రను సన్మానిస్తున్న దృశ్యం


నియోజకవర్గ సమస్యలపై చర్చిస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, ఏప్రిల్ 10 ప్రభాతవార్త
జిల్లా కేంద్రానికి రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర బుధవారం ఎమ్మెల్యే బండారు శ్రావణి ఆహ్వానం మేరకు వారి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ కుటుంబ సభ్యలు ఆయనను స్వాగతించారు. అనంతరం మంత్రి కొల్లు రవీంద్రను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రితోపాటు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, టిడిపి సీనియర్ నాయకులు బండారు లీలావతి, బండారు రవికుమార్ తదితరులు ఉన్నారు.

# పోలీసుల అదుపులో మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ?

### చేబ్రోలు కిరణ్ పై దాడికించిన గోరంట్ల మాధవ్
### గుంటూరు పోలీసులు అదుపులోకి


గోరంట్ల మాధవ్

అనంతపురం, ఏప్రిల్ 10, (ప్రభాత వార్త బ్యూరో)
వైసీపీ నేత, హిందూపురం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను గురువారం గుంటూరు పోలీసులు అదుపులో తీసుకున్నట్లు సమాచారం. చేబ్రోలు కిరణ్ పై దాడి చేశారనే కారణంతో మాజీ ఎంపీ గోరంట్ల మాధవను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి పై చేబ్రోలు కిరణ్ ఆరోపణలు చేశారనే కారణంతో ఆయనపై గోరంట్ల మాధవ్ దాడి కి ప్రయత్నం చేసినట్లు సమాచారం.. గోరంట్ల మాధవ్ అరెస్టు వ్యవహారం అనంతపురం జిల్లాలో చర్చనీ యాంశంగా మారింది. వైయస్ భారతిని అసభ్య పదజాలంతో మాట్లాడారనే కారణంతో ఇప్పటికే చేబ్రోలు కిరణ్ గుంటూరు పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల అదుపులో ఉన్న చేబ్రోలు కిరణ్ పై కొంతమంది వైసీపీ వారితో కలిసి దాడికి యత్నించారు అని కారణంతో మాజీ ఎంపీ గోరంట్ల మాధవను గుంటూరు పోలీసులు అదుపులో తీసుకున్నారు.. ఇప్పటికే గోరంట్ల మాధవ్ పై ఒక కేసు ఉంది.

# అర్హతవున్న ప్రతి సమస్యను పరిష్కరిస్తాం..

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రభుత్వ విప్ కాలవ


అర్జీలు స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు.

రాయదుర్గం రూరల్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త:
ఆర్జీదారుడి అర్హతమైన సమస్యలను పరిష్కారం చేస్తామని ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు హామీ ఇచ్చారు. పట్టణంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించారు. రాయదుర్గం రూరల్ పరిధిలోని వివిధ గ్రామాల నుండి అనేక మంది తరలివచ్చి తమ సమస్యలపై నేరుగా ఎమ్మెల్యే కాలవకు ఆర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో జరిగిన అనేక అవినీతి, అక్రమాలు, మోసాలపై సమగ్ర దర్యాప్తు జరిపించి బాధ్యులపై చట్ట ప్రకారం కఠిన చర్య తీసుకోవడం జరుగుతుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టి నప్పటి నుండి పేదలు, బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతికి అత్య ంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాలా ముందుకు తీసుకె ళ్లాలనే దృ డ సంకల్పంతో కష్టపడి పని చేస్తోందన్నారు. ప్రజా సమస్యలపై మరింత బాధ్యతా యుతంగా శ్రమిస్తోందన్నారు. ప్రతి సోమవారం అన్ని శాఖల అధికారులతో ఫిర్యాదుల దినోత్స వం నిర్వహిస్తుండగా ప్రజా ప్రతిని ధులు కూడా వారానికి ఒకసారి ప్రత్యేకంగా ఫిర్యాదుదారుల నుండి నేరుగా ఆర్జీలు స్వీకరించే కార్యక్రమం రూపొందించారన్నారు. ప్రభుత్వం తమ సమస్యలపై వెనువెంటనే స్పందిస్తుందన్న విశ్వాసంతో ప్రజలు విరివిగా ఆర్జీలు సమర్పిస్తున్నారన్నారు. ప్రజలు ప్రభుత్వం పై పెట్టుకొన్న ఆశలకు అనుగుణంగా పని చేస్తోమన్నారు ప్రతి ఆర్జీని సంబంధిత శాఖధికారుల దృష్టికి తీసుకెళ తామని చెప్పారు. అందులో అర్హత కలిగిన దరఖాస్తులు పరిశీలి ంచి చర్యలు తీసు కోవడం జరుగుతుందన్నారు. తన సం తకంతో వచ్చిన ఆర్జీలుపై అధికా రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టా లని సూచించారు. అర్హత కలిగిన వాటిని వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఒకవ ేళ ఇతరత్రా ఇబ్బంది ఉన్నట్లైతే ఎందువల్ల ఆలస్యం అవుతుందో సంబంధిత ఆర్జ దారుడికి తప్పక వివరించాలన్నారు. రెవెన్యూ అంశాలకు సంబందించిన ఆర్జీలు ఎక్కువ స్థాయిలో ఉండగా ఇంటి పట్టాలు, పక్కా ఇళ్లు, పెన్షన్లు తదితర వాటికి ఎక్కు వ మంది ఆర్జీలు ఇచ్చుకొంటున్నారన్నారు. 2029 నాటికి అర్హులైన ప్రతి పేదోడికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలన్నది ముఖ్య మంత్రి చంద్ర బాబు సంకల్ప మని వివరించారు. పట్టణ పరిధిలో 2.5సెంట్లు, గ్రామీణ ప్రాం తాల్లో 3సెంట్ల స్థలంలో సౌకర్యంతంగా ఇంటి నిర్మాణాలు చేపడ తా మన్నా రు. ఖాళీ స్థలం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత కింద, స్థలం లేనివా రికి స్థలంతో పాటు పక్కా ఇంటి నిర్మాణాన్ని రెండో ప్రాధాన్యత కింద చేప డుతా మన్నారు. పేదలకు న్యాయం చేయటానికి ప్రభుత్వం అనునిత్యం పని చేస్తు ం దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కొండన్న, తహాసీల్దా ర్ నాగ రాజు, మండల కన్వీనర్ ఎంఆర్ఎఫ్ హనుమంతు, వివిధ గ్రామా ల నుండి వచ్చిన ఆర్జీదారులు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఆర్జీలు సమర్పించడానికి వచ్చే ఆర్జీదారులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో తమ సిబ్బందితో కలిసి గట్టి భందోబస్తు నిర్వహించారు.

# ఆధ్యాత్మిక పాదయాత్ర చేపట్టిన భక్తులకు ఎమ్మెల్యే దగ్గుపాటి సన్మానం

### - రామేశ్వరం నుంచి కాశీ వరకు తమిళనాడు భక్తుల పాదయా - భ్రక్తులకు జిల్లాలో భోజనం, వసతి కల్పించిన ఎమ్మెల్యే దగ్గుపాటి - ఇది తనకు దేవుడిచ్చిన అవకాశమన్న ఎమ్మెల్యే దగ్గుపాటి


పాదయాత్ర చేస్తున్న భక్తులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

అనంతపురం అర్బన్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త
రామేశ్వరం నుంచి కాశీ వరకు పాదయాత్ర చేపట్టిన తమిళనాడు భక్తులకు ఎమ్మెల్యే దగ్గుపాటి తన వంతుగా సాయం అందించారు. 120 రోజుల పాటు సుదీర్ఘ పాదయాత్ర చేపట్టిన తమిళనాడు భక్తులు ఇటీవల అనంత పురం జిల్లాలోకి ప్రవేశించారు. అప్పటి నుంచి అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వారికి అవసరమైన భోజనం, వసతి ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఇవాళ పాదయాత్ర అనంతపురంకి రావడంతో ఆయన నేరుగా వెళ్లి వారిని కలిశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సతీమణితో పాటు బంధువులు, ఆయన కార్యాలయ సిబ్బంది, పలువురు టిడిపి నాయకులు పాదయాత్ర చేస్తున్న భక్తులకు ఘనంగా సన్మానం చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. తమకు ఇలా సాయం అందిస్తున్న దగ్గుపాటి కుటుంబానికి ఎప్పుడు మంచి జరగాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ.. 1983 నుంచి వీరంతా ప్రతి ఏడేళ్లకు ఓసారి ఇలా పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు.

మొత్తం 2500 కిలోమీటర్లు పాదయాత్రగా వెళ్లడం అన్నది మామూలు విషయం కాదన్నారు. లోక కళ్యా ణం కోసం చేస్తున్న ఈ యాత్రకు తన వంతు సహకారం అందిం చడం దేవుడు ఇచ్చిన అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే వారు 800 కిలోమీటర్ల మేర పాదయాత్ర చేశారని.. ఇంకా 1700 కిలోమీ టర్లు వెళ్లాల్సి ఉందన్నారు. మొత్తం 120 రోజులపాటు ఈ పాదయాత్ర సాగుతుం దని వారికి అనునిత్యం భగవంతుడు అండగా ఉండి ముందుకు నడిపిస్తారని ఆయన ఆకాంక్షిం చారు. గతంలో నీలం సంజీవరెడ్డి ఉన్నప్పుడు అనంతపురం జిల్లాలో వీరికి ఇలాంటి సాయం అం దించారని గుర్తు చేశారు. ఆ తర్వాత తనకు ఇలాంటి అవకాశం దక్కిందన్నారు. గతంలో ఎంపీ పీగా ఉన్న సమయంలో కూడా వారు పాదయాత్ర చేస్తు న్నప్పుడు ఇలానే భోజ నం, వసతి సౌకర్యం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి గుర్తు చేసుకున్నారు. వారు ఏ ఆశయం కోసమైతే ఈ పాదయాత్ర చేస్తున్నారో అది నెరవేరే విధంగా దేశంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని దగ్గుపా టి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభు త్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయ కులు సింగమనేని రామాంజనేయులు, బోయపాటి రామచంద్ర, దగ్గుపాటి రాజా, వెంక టపతి, లక్ష్మీనారాయణ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ కెమెరాలను నేరాల నియంత్రణతో పాటు వివిధ విధుల్లో విస్తృతంగా వినియోగించాలి

### - జిల్లా ఎస్పి జగదీష్



ఎస్పి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న సిఐ యుగంధర్



మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్

మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్
అనంతపురం కలెక్టరేట్, ఏప్రిల్ 10 ప్రభాతవార్త
డ్రోన్ కెమెరాలను నేరాల నియంత్రణతో పాటు వివిధ విధుల్లో విస్తృతంగా వినియోగించాలని జిల్లా ఎస్పి జగదీష్ అన్నారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం గురువారం జిల్లా ఎస్పి పి.జగదీష్ నిర్వహించారు జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, అస్తి సంబంధిత నేరాలు, ఇతర కేసుల నమోదు, ఛేధనల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించి, క్రిమినల్ డైరీ ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. జిల్లాలో పెండింగ్ లో వున్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులు, హత్య కేసులు, పిఓసి ఎస్ఓ రేప్ కేసులు, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, మిస్సింగ్, చీటింగ్ కేసులు, ప్రాపర్టీ కేసులు, రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు కేసుల్లో దర్యాప్తు, రికవరీల గురించి సర్కిల్ వారీగా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఓపెన్ డ్రింకింగ్‌పై దృష్టి పెట్టాలని, డ్రోన్ కెమెరాలు విస్తృతంగా వాడాలన్నారు. జాతరలు, రథోత్స వాలు, ఆందోళ నలు, భారీ బందోస్తులు, ఎన్ఫోర్స్మెంట్ వర్కుల్లో ప్లై చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించాలని, ఇతర ప్రభుత్వ విభాగాలతో కలసి బ్లాక్ స్పాట్స్ సందర్శి ంచి తగు చర్యలు తీసుకోవాలని, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఓవర్‌లోడ్, త్రిబుల్ రైడ్, హెల్మెట్ లేకుండా, రోడ్డు నిబంధనలు పాటించని వాహనదారులపై ఈ చలాన ద్వారా ఫైన్లు విధించాలన్నారు. మట్కా, పేకాట, గంజాయి, ఇసుక అక్రమ రవాణా, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేయాలన్నారు. ఫ్యాక్షన్ ప్రభావిత, సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకోకుం డా ప్రజల్లో అవగాహన తీసుకరా వాలన్నారు. నేరాలపై ప్రజల్లో అవగాహన తెచ్చేందుకు జిల్లా వ్యాప్తంగా తిప్పుతున్న ఎల్ఇడి డిస్ప్లే మహీంద్రా బొలేరో వాహనం సేవలు విరివిగా వినియోగించాలని జిల్లా ఎస్పి తెలిపారు.

**సి.ఐ యుగంధర్‌కు డిజిపి డిస్క్ అవార్డును అందచేసిన జిల్లా ఎస్పి :**

పామిడి సిఐ యుగంధర్ 2022 సంవత్సరంలో రాయదుర్గం సిఐగా పని చేసే సమయంలో మధ్యప్రదేశ్, మహరాష్ట్ర గ్యాంగుల నుండి 24 తుపాకులు సీజ్ చేశారు. అద్భుతమైన ఈ గుడ్‌వర్క్‌ను గుర్తించి సిఐ యుగంధర్‌ను రాష్ట్ర డిజిపి డిస్క్ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును గురువారం జిల్లా ఎస్పి ప్రదానం చేశారు. ఈ సమావేశంలో తాడిపత్రి ఎఎస్పి రోహిత్ కుమార్‌చౌదరి, అడిషనల్ ఎస్పి డి.వి.రమణమూర్తి, డిఎస్పిలు వెంకటేశ్వలు, రవిబాబు, శ్రీనివాస్, మహబూబ్‌బాష, ట్రైనీ డిఎస్పి అస్రాఫ్‌అలీ, జిల్లాలోని సిఐలు, ఎస్ఐలు తదితర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# నూతన మధ్య విధానం ద్వారా ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నాం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత.

**( మొదటి పేజీ తరువాయి )** మద్యం స్కాం లో బాధ్యులైన వారు ఎవరూ తప్పించుకోలేరని వారందరిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కప్రజా ప్రతినిధి పై అక్రమ కేసులు పెట్టడం, దాడులు చేయడం జరిగిందన్నారు. మొన్న రాప్తాడు నియోజకవర్గానికి వచ్చి కుటుంబ కలహాలతో జరిగిన హత్యను రాజకీయం చేయడానికి డబ్బులు ఇచ్చి జనాలను పోగుచేసి పోలీసులపై అనుచిత వ్యాఖ్యలను చేస్తున్నారని దీనిని ప్రజలందరూ గమనించాలన్నారు. గతంలో కూడా గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంటి పై, తెలుగుదేశం కార్యాలయం పై దాడి చేసిన వారికి ప్రమోషన్స్ ఇస్తూ మంత్రి పదవులను ఇవ్వడం జరిగిందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలకు పెద్దపీట వేస్తున్నదని,ఏ రాష్ట్రంలో లేని విధంగా 4000 రూపాయలపింఛన్‌ఇస్తున్నదని,సంవత్స రానికి 33 వేల కోట్ల రూపాయలు, ప్రతి నెల 64 లక్షల పింఛన్లు ఇస్తున్నామన్నారు. దీపం పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లను అర్హత కలిగిన ప్రతిఇంటికిఅందజేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలన్నారు. 2016 సంవత్సరంలో ఇక్కడ ఉన్న పాత సారా బాట్లింగ్ ప్లాంట్ కాలిపోయి సుమారు ఎనిమిది నుంచి తొమ్మిది కోట్లు నష్టం వాటిల్లిందన్నారు. ఇన్సూరెన్స్ క్లైమ్ చేయడం జరిగిందన్నారు. అప్పుడు తాను ఎక్సైజ్ కమిషనర్ గా పని చేస్తున్నానని ప్రస్తుత మంత్రివర్యులు అప్పుడు కూడా ఎక్సైజ్ శాఖ మంత్రిగా ఉన్నారని వారి ఆదేశాల మేరకు అనంతపురంనకు రావడం జరిగిందని కాలిపోయిన ప్లాంట్ ను పరిశీలించడం జరిగిందన్నారు. నూతన గోడౌన్ నిర్మించేలా మంత్రి ఉత్తర్వులు జారీ చేశారన్నారు.అనంతరం అధునాతన గోడౌన్ గా నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొంత భూ సమస్య ఉందని, ఆ సమస్యను జిల్లా కలెక్టర్ తొందరగా పరిష్కరించాలని, ఇందుకు స్థానిక ప్రజా ప్రతినిధులు కూడా సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆ భూమి కూడా అందుబాటులోకి వస్తే మరిన్ని కార్యాలయాలు ఏర్పాటు చేసి సజావుగా కార్యకలాపాలు నిర్వహించేందుకు వీలుంటుంది అన్నారు. ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు డిస్టలరీస్, బ్రేవరీస్ కమిషనర్ నిశాంత్ కుమార్ ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ, సుమారు 27 వేల చదరపు అడుగులలో అత్యంత సాంకేతికతతో కూడిన ఆత్యాధునిక గోడౌన్‌ను నిర్మించడం జరిగిందన్నారు. హమాలీలు పనిచేసేందుకు ఈ గోడౌన్ సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ, 2016లో ఈ గోడౌన్ కాలిపోయి ందని అప్పట్లోనే మంత్రిగా ఉన్న కొల్లు రవీంద్రను నూతన గోడౌన్ నిర్మిం చాలని కోరడం జరిగిందని అందుకు 11 కోట్ల రూపాయలు కూడా అపట్లో మంజూరు చేయడం జరిగింద న్నారు. మరలా వారి చేతుల మీదుగానే ఈ గోడౌను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. హమాలీల సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి మరియు అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. కోర్టులో ఉన్న భూ సమస్యను అధికారులు తాము కలిసి పరిష్కరి స్తామ న్నారు. మరో ఐదు కోట్లు నిధులు మంజూరు చేస్తే పూర్తిస్థాయి గోడౌన్ తయారవుతుందన్నారు. మడకశిర, సింగనమల ఎమ్మెల్యేలు ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణిశ్రీ మాట్లాడుతూ, హమాలీల సమస్యలను పరిష్కరించాల న్నారు.అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ పరిటాల సునీతమ్మ కృషితో మరల ఈ నూతన గోడౌన్ ప్రారంభించు కోవడంజరిగి ందన్నారు. మంత్రివర్యులు,ఎక్సైజ్, శాఖఉన్నతాధికారులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జ్ఞాపికలను బహుకరించారు. ప్రారంభోత్స వ కార్యక్రమం అనంతరం మంత్రి హమాలీలకు యూనిఫామ్ లను పంపిణీ చేసి,ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి నూతన గోడౌన్ ఆవరణంలో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగేశ్వరి, ఎంపీటీసీ లక్ష్మి విశ్వనాథ్, జాయింట్ కమిషనర్ అనసూయ దేవి, ఏపీ.ఎస్.బి సి లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రవణ్ కుమార్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ కమిషనర్, మునుస్వా మి,ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి.రామ్మోహన్ రెడ్డి, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, తహసీల్దార్ మోహన్ కుమార్, మండల కన్వీనర్ సూర్యనా రాయణ, ప్రధాన కార్యదర్శి పాము రాయి రఘు, మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్, మాజీ మేయర్ స్వరూప, గార్లదిన్నె మాజీ జెడ్పిటిసి విశా లాక్షి, సిండికెట్ నగర్ డీలర్ కుళ్లాయి బాబు, మండల స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎక్సైజ్అధికారులు,ప్రజాప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.